
# ప్రజాభూమి

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



తెలంగాణ ఎడిటర్ విప్పల చంద్రశేఖర్ | శనివారం | 02.12.2024 | పేజీలు : 08 | నమూన సంచిక | వెల : అమూల్యం


# రైతులే మా అజెండా

## రైతు భరోసాపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన

- సంక్రాంతి తర్వాత రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు
- బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు చేసిన రైతు భరోసా ఆగదు
- తెలంగాణ ప్రభుత్వం రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉంది ..
- కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు మేము వడ్డీ కడుతున్నాం
- రైతులకు, ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది..



హైదరాబాద్, ప్రజాభూమి

తెలంగాణ రైతులకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. రైతు భరోసా అమలుపై కీలక ప్రకటన చేశారు. సంక్రాంతి పండుగ తర్వాత రైతు భరోసా నిధులు రైతుల అకౌంట్లో జమ చేస్తామని ప్రకటించారు. రైతు భరోసా విధివిధానాలను రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో చర్చించి నిర్ణయిస్తామన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మారీచుల మాటల నమ్మొద్దన్నారు. సోనియా గాంధీ గ్యారంటీగా తాను చెబుతున్నానని రైతులకు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. రూ.7 లక్షల కోట్ల అప్పుతో కేసీఆర్ ప్రభుత్వాన్ని అప్పగించారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన వెంటనే ఆస్తులు, మిగతా 2లో...

# ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..

- నర్సంపేట ఏరియా కమిటీ కార్యదర్శి బద్రు సహా ఏడుగురు నక్సల్స్ మృతి



ములుగు, ప్రజాభూమి

ములుగు జిల్లాలోని ఏటూరు నాగారం ఏజెన్సీ ఏరియాలో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. గ్రేహౌండ్స్ బలగాలు , మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు నక్సల్స్ మృతి చెందారు. ఇందులో ఇద్దరు కీలక నేతలు ఉన్నారు.ఘటనాస్థలి నుంచి పోలీసులు భారీగా ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి అధికారికంగా పోలీసుల నుంచి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ ఎన్ కౌంటర్ ను ములుగు జిల్లా ఎస్పీ ధ్రువీకరించారు. ఇక ఈ ఎన్ కౌంటర్ పై మావోయిస్టు పార్టీ నుంచి కూడా ఎలాంటి ప్రకటన ఇంకా రాలేదు. అయితే ప్రాథమిక సమాచారం ప్రకారం ఈ ఎన్ కౌంటర్ లో చనిపోయినవారి మిగతా 2లో..

# ఏడాది పాలనలో కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైంది

- ఎవరు మెచ్చుకునే పరిస్థితి లేదు
- ముఖ్యమంత్రి తన భుజం తానే తట్టుకుంటున్నాడు
- మాది సుపరిపాలన అంటూ డబ్బా కొట్టుకుంటున్నాడు
- బీఆర్ఎస్‌నేత మాజీ మంత్రి హరీష్‌రావు వెల్లడి

2 లో



# ప్రతి ఎకరానికి సాగు నీరందిస్తాం

- పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం
- ప్రతి ఎకరానికి సాగు నీరు అందేలా పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి
- తెలంగాణ రాష్ట్రంలో రికార్డు స్థాయిలో 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి
- సన్న రకం ధాన్యం 2800 కంటే తక్కువ ధరకు ప్రైవేట్‌లో అమ్ముకుండా చర్యలు
- 10 నెలల కాలంలో 50 వేల పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం
- తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టు సాగు నీరు అందే ప్రాజెక్టు చేపట్టాలి
- నీటిపారుదల ప్రాజెక్టులు, పౌరసరఫరాల విభాగం పై సమీక్ష నిర్వహించిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హైదరాబాద్, ప్రజాభూమి

కరీంనగర్ జిల్లా పరిధిలో ప్రతి ఎకరానికి సాగునీరు అందే విధంగా పెండింగ్ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లతో కలిసి ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలోని సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, పౌరసరఫరాల శాఖ విభాగం పై ఉమ్మడి కరీంనగర్ జిల్లా కలెక్టర్ లు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు..గౌరవెల్లి ప్రాజెక్టు కాల్వ పనులు, కాళేశ్వరం ప్యాకేజ్ 9 పెండింగ్, చిన్న కాళేశ్వరం (ముక్తేశ్వర) ఎత్తిపోతల పథకం, కలికోట సూరమ్మ ప్రాజెక్టు, పత్తిపాక రిజర్వాయర్ నిర్మాణం, రామగుండం ఎత్తిపోతల పథకం, ఎల్లంపల్లి కెనాల్ నెట్ వర్క్ ప్యాకేజ్ 2 మిగతా 2లో...

# 6 గ్యారంటీలు.. 66 మోసాలు

కాంగ్రెస్ పై బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల




2 లో

# మాలలు ఐక్యంగా పోరాడి ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలి

- రిజర్వేషన్ల వర్గీకరణ కాదు, జనాభా దామాషా ప్రకారం ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలి
- మాలలంతా ఐక్యంగా ఉంటే హక్కులు సాధించుకోవడం సులభం
- అంబేడ్కర్‌ను ఎవరూ విమర్శించిన, మాలలు ఊరుకునేది : చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి
- వర్గీకరణ పేరుతో మాల, మాదిగల మధ్య ఐక్యత దెబ్బ తీసే కుట్ర : ఎంపీ మల్లు రవి

2 లో



# రైతులే మా అజెండా



మెదటి పేజీ తరువాయి

అప్పులపై శ్వేతపత్రం విడుదల చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులపై తాము ప్రతినెలా రూ.6,500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామన్నారు.

**రూ.500 బోనస్**

సన్నరకం వరి ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సన్నబియ్యం తోనే భోజనాలు అందించేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణను అప్పులమయంగా చేశారని మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేశామన్నారు. ఇది దేశంలోనే ఒక రికార్డు అన్నారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి వచ్చే మారీచులను రైతులు నమ్మొద్దని కోరారు. తమ ప్రభుత్వం రైతుల కోసం పనిచేస్తుందని తెలిపారు. గుజరాత్ గులామ్ గిరి చేసే కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి...తెలంగాణ గురించి మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. ప్రధాని మోదీ ఇచ్చిన హామీలపై చర్చకు రావాలని కిషన్ రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

**సన్న వడ్లు పండించాలి**

తెలంగాణపై రూ. 7లక్షల కోట్లు అప్పు ఉందని సీఎం తెలిపారు. ప్రతినెలా రూ. 6500 కోట్లు వడ్డీ కట్టాల్సి ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా దిగజారిందో ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. కేసీఆర్ హయాంలో అప్పుల గురించి గతంలో ఎవరూ బయటపెట్టలేదన్నారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ గ్యారెంటీలను తప్పక అమలు చేస్తామన్నారు. 2023 వర్షాకాలంలో రైతు బంధును కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు వేయలేదని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. రైతులు సన్న వడ్లు పండించాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డులపై ప్రజలకు సన్న బియ్యం అందిస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రూ. 7625 కోట్లు రైతుబంధు నిధులు జమ చేశామన్నారు.

**రైతులే మా అజెండా**

బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు విషయాలను ఎప్పుడూ బయటపెట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. అధికారంలోకి రాగానే అన్ని అంశాలపై శ్వేతపత్రాలు విడుదల చేశామన్నారు. నెహ్రూ నుంచి వైఎస్ఆర్ వరకు రైతులే కాంగ్రెస్ అజెండా అన్నారు. కేసీఆర్ బకాయి పెట్టిన రైతుబంధును తాము చెల్లించామన్నారు. ఆగస్టు 15 నాటికి 22.22 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామన్నారు. ఆగస్టు 15 నాటికి రైతుల ఖాతాల్లో రూ.18 వేల కోట్లు జమ చేయగా, నిన్న 3.14 లక్షల మంది ఖాతాల్లో రూ.2,747 కోట్లు జమ చేశామన్నారు. రుణమాఫీ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు.

# ప్రతి ఎకరానికి సాగు నీరందిస్తాం

మెదటి పేజీ తరువాయి

పనులు, ధాన్యం సేకరణ, కస్టం మిల్లింగ్ రైస్ డెలివరీ తదితర అంశాల పై మంత్రి ఉత్తమ్ సుదీర్ఘంగా చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత దేశంలోని ఏ ఇతర రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా 1.53 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం రైతులు పండించారన్నారు. గతంలో ఎక్కడా లేని విధంగా సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుందన్నారు. రైతులకు ఎక్కడా తరుగు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని, రైతులకు రికార్డు సమయంలో వడ్ల డబ్బులు పడ్తున్నాయన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో ధాన్యం సేకరణ సంతృప్తి కరంగా ఉందన్నారు. డిసెంబర్ 4న సీఎం పర్యటన ఉన్న సందర్భంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తే గంటల వ్యవధిలో రైతులకు మద్దతు ధర, బోనస్ చెల్లించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి పర్యటన సమయానికి 100 శాతం ధాన్యం డబ్బులు చెల్లించి ఉండాలని ఆదేశించారు.

సన్న రకం ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా అధికంగా కొనుగోలు చేయాలని, ప్రైవేట్ వ్యాపారులు ఎక్కడ 2800 కంటే తక్కువ ధరతో సన్న రకం ధాన్యం కొనుగోలు చేయకుండా చూడాలన్నారు. రాబోయే సంవత్సరంలో రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం ఇస్తున్నామని, దీనికి అనుగుణంగా కనీసం 36 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలన్నారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర గడిచిన నేపథ్యంలో డిసెంబర్ 4న పెద్దపల్లి జిల్లాలో లక్ష మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, తమ ప్రభుత్వం 10 నెలల కాలంలో 50 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రభుత్వంలో ఉన్న ఖాళీలను భర్తీ చేస్తూ ప్రైవేట్ సంస్థలో యువత ఉపాధి పొందేలా అవసరమైన నైపుణ్య శిక్షణ అందిస్తున్నామన్నారు.

సీఎం సభకు పెద్ద ఎత్తున ప్రజలు వచ్చి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. పత్తిపాక రిజర్వాయర్ 2950 కోట్లతో 5 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించేందుకు ప్రాథమిక అంచనాలు తయారు చేశామన్నారు. రామగుండం ఎత్తిపోతల పథకం 95 శాతం పూర్తయిందని, డిసెంబర్ నెలాఖరు వరకు పెండింగ్ పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నుంచి రైతులకు సాగు నీరు అందించాలని, పాలకుర్తి ఎత్తిపోతల పథకం ప్రతిపాదనలు, నీటి కేటాయింపుల ప్రక్రియ పూర్తి కావాలన్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు లోని ప్యాకేజ్ 9 పెండింగ్ పనులు, చిన్న కాళేశ్వరం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు.

**సన్నాలకు బోనస్ తో రైతుల్లో ఆనందం మంత్రి శ్రీధర్ బాబు**

సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ అందించడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. అధికంగా లాభం చేకూరుతుందని, రైతులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రాధాన్యతను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని, 2 లక్షల రుణమాఫీ, సన్న రకం వడ్లకు 500 రూపాయల బోనస్ పథకాల లబ్ధి పొందుతున్న రైతులతో వీడియోలు చేసి ప్రచారం చేయాలని, గ్రామాలలో లబ్ధిదారుల జాబితా ప్రదర్శించాలన్నారు.

చిన్న కాళేశ్వరం ముక్తేశ్వర ఎత్తిపోతల పథకం గత 10 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైందని, ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియ త్వరగా చేపట్టాలన్నారు. దేవాదుల ప్రాజెక్టుగా సంబంధించి మరిన్ని అవుట్ లెట్ నిర్మాణం చేయాలన్నారు.

పత్తిపాక రిజర్వాయర్ నిర్మించడం వల్ల 2.4 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణతో పాటు కొత్తగా మరో 15 వేల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుందన్నారు. పోతారం ఎత్తిపోతలకు పథకం, భీం ఘనపూర్ ఎత్తిపోతల పథకం పనుల ప్రతిపాదనలు అందజేయాలన్నారు.

**నాణ్యమైన భోజనం అందేల చూడాలి :మంత్రి పొన్నం ప్రభాకర్**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలో కలెక్టర్ల తో పాటు ఉన్నతాధికారులు సందర్శించి నాణ్యమైన భోజనం అందేలా చూడాలి. మెస్ చార్జీలను గ్రీన్ ఛానల్ ద్వారా అందిస్తున్నామన్నారు. ధాన్యం సేకరణ సజావుగా జరుగుతుందని, రైస్ మిల్లర్లు కూడా ప్రభుత్వ పాలసీ అనుసరిస్తూ సహకారం అందిస్తున్నారన్నారు. గౌరవెల్లి గండేపల్లి ప్రాజెక్టులను లింక్ చేసి సమాంతరంగా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టుకు సంబంధించి బండ్ నిర్మాణం చివరి దశలో ఉందని, కాలువల పనులకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలని, భూ సేకరణ పై ఎటువంటి కోర్టు నిబంధనల లేనందున ముందుగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్య నారాయణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ తోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఏడాది పాలనలో కాంగ్రెస్ అన్ని రంగాల్లో విఫలమైంది

హైదరాబాద్, ప్రజాభూమి

ఏడాది కాంగ్రెస్ పాలన అన్ని రంగాల్లో విఫలమైందని,. ఈ సర్కారు ఉత్త బేకారు ఉన్నదని ప్రజలు అనుకుంటున్నారని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. .ఎవరు మెచ్చుకునే పరిస్థితి లేదు గనుక, ముఖ్యమంత్రి తన భుజం తానే తట్టుకుంటున్నాడని.. మాది సుపరిపాలన అంటూ డబ్బా కొట్టుకుంటున్నాడని విమర్శించారు.. ఈ మేరకు ఒక లేఖ ఆయన నేడు విడుదల చేసారు. నీది సుపరిపాలన అని ప్రజలు చెప్పాలని.. నువ్వు కాదు రేవంత్ రెడ్డి అన్నారు. నీ అపరిపక్వత నీ అసమర్థత, నీ ప్రతికూల వైఖరితో రాష్ట్రంలో నేడు అన్నిరంగాల్లో ప్రతికూల వాతావరణం నెలకొన్నదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము మంచి ఆర్థిక వృద్ధితో రాష్ట్రాన్ని అప్పగిస్తే.. నీ రాక తర్వాత ఆశించిన మేరకు ఆర్థిక వృద్ధి రేటు పెరగలేదన్నారు. వృద్ధిరేటు పెంచే సత్తా లేదు.. సంపద పెంచలేక, ప్రజలకు పంచలేక నోటికి వచ్చినట్లు వాగుతున్నావంటూ మండిపడ్డారు.

నెపం ప్రతిపక్షం మీదకు నెట్టుతున్నావని.. ఆడరాక మద్దెల ఓడు అనే సామెతకు నీ మాటల్ని మించిన నిదర్శనం లేదంటూ ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వానికి ఆదాయం పెంచే సత్తా లేదని.. ఇచ్చిన హామీలు అమలు చేసే చిత్తశుద్ధి, ప్రజలకు వాస్తవం చెప్పే దమ్ము లేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలన ఎట్లుందంటే.. ముందు దగా, వెనుక దగా, కుడి ఎడమల దగా దగా అన్న శ్రీశ్రీ కవితలా ఉందన్నారు. రూ.7లక్షలకోట్ల అప్పు అని ఏడాది కాలం నుంచి చెప్పిన అబద్ధం మళ్లీ మళ్లీ చెబుతున్నారంటూ ఫైర్ అయ్యారు. అబద్దాలు ప్రచారం చేస్తే గోబెల్స్ ప్రచారం అంటారని.. గోబెల్స్‌ని మించిన రేబెల్స్ ప్రచారం నీది అంటూ ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వం దాచిందని అసత్య ప్రచారం చేస్తున్నావని.. ప్రభుత్వం అట్ల దాచే అవకాశమే ఉండదు రేవంత్ రెడ్డి అంటూ మండిపడ్డారు.

అప్పులు బహిరంగ రహస్యమేనని.. గణాంకాలన్నీ పబ్లిక్ డొమైన్‌లో ఉంటాయన్నారు. ప్రతీ ఏటా అసెంబ్లీలో ప్రవేశపెట్టే కాగ్ నివేదికల్లో ఉంటాయన్నారు. ఆ నాడు సీఎల్పీ లీడర్‌గా ఉన్న భట్టి విక్రమార్కకు రాష్ట్ర అప్పులు ఎంతో, ఆదాయం ఎంతో తెలియదా? అంటూ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న మొత్తం అప్పు రూ.4,26,499 కోట్లు అని అసెంబ్లీ వేదికగా లెక్కలతో సహా నిరూపించానన్నారు. ఇప్పటికీ అదే సవాల్ చేస్తున్నానన్నారు. నా వాదనలో సత్యం ఉందని.. సత్యాన్ని ఎదుర్కొనే శక్తి నీకు లేదని.. ఆర్థిక మంత్రికి లేదన్నారు.

తోచిన అబద్ధమల్లా చెప్పి ప్రజల్ని తొవ్వ తప్పిద్దామనే తొండి బుద్ధి మీది అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఛానల్ వేదికగా కూర్చుందామని.. ఏ ఆర్థిక నిపుణులతో కూర్చుందామో చెప్పు.. తప్పించుకోవద్దన్నారు. నీపేరే ఎగవేతల రేవంత్ రెడ్డి అని.. రైతుబంధును ఎవరు ఎగ్గొట్టారో ప్రజలకు తెలియదా? అంటూ ప్రశ్నించారు. ప్రజల విజ్ఞత మీద నీకు చాలా తక్కువ అభిప్రాయం ఉందన్నారు. మోసం చేసుడు నీకలవాటు, మోస పోవుడు ప్రజలకు అలవాటు అనే కదా నీ నమ్మకం అంటూ తీవ్రంగా స్పందించారు.

గత ఎన్నికలకు ముందు రైతుబంధు కోసం 7,200 కోట్ల నిధులు సిద్ధం చేసి రైతుల ఖాతాల్లో వేసేందుకు ఎన్నికల కమిషన్ పర్మిషన్ తీసుకున్నామని.. తెల్లవారితే ఖాతాల్లో వేస్తామని తొర్రూరు సభలో స్వయంగా నేనే ప్రకటించానన్నారు. రైతుబంధు ఖాతాల్లో పడితే నీకు ఓట్లు డబ్బాలో పడవని భయమై, దుర్మార్గంగా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు ఆపింది నువ్వేనన్నారు. నోటికి కాడికి వచ్చిన బుక్కను ఎగ్గొట్టిన పాపాత్ముడివి నువ్వు అంటూ మండిపడ్డారు.

ఇప్పుడైతే రూ.10వేలు, మేమొస్తే రూ.15వేలు అని రైతులను ఊరించి, నమ్మించి ఓట్లు కొల్లగొట్టిన ఘరానా మోసగాడివి నువ్వు అంటూ ఘాటుగా స్పందించారు. పార్లమెంట్ ఎన్నికల ముందు మేము నిలదీస్తే విధిలేక మేము సిద్ధం చేసిన నిధులతో రైతుల ఖాతాల్లో 5వేలే వేశామని.. 7500 ఎందుకు వేయలేదంటూ నిలదీశారు. నిజాయతీ ఉంటే సమాధానం చెప్పాలనన్నారు. మొన్న వానాకాలం పూర్తిగా ఎగ్గొట్టినవని.. రైతుబంధును ఆపింది నువ్వు, లేని ఆశలు రేపింది నువ్వు, తీరా అధికారంలోకి వచ్చి ఎగవేసింది నువ్వు.. ఎగ్గొట్టింది మేమా నువ్వా? అంటూ ఫైర్ అయ్యారు. అబద్దానికి అంగీ లాగు వేస్తే అచ్చం రేవంత్ రెడ్డి లెక్కనే ఉంటదని ప్రజలు అనుకుంటున్నారన్నారు. వరుసగా రెండు సంవత్సరాలు కరోనా వచ్చి రాష్ట్ర పరిస్థితి అతలాకుతలం అయిపోయినా కేసీఆర్ రైతు బంధును ఆపలేదని గుర్తు చేశారు.

మా హయాంలో మొత్తం 11 విడతల్లో రూ.72,815 కోట్లను రైతుల ఖాతాల్లో జమచేసిన రైతు బాంధవుడు కేసీఆర్ అన్నారు. ఆరు నూరైనా రైతు బంధు ఆపని కేసీఆర్ ఎక్కడా? ఏడాదిలోనే చేతులెత్తేసిన నువ్వెక్కడ ? కేసీఆర్ పేరు ఉచ్చరించే నైతికత కూడా నీకు లేదన్నారు. నీకు దమ్ముంటే, రైతుల మీద నిజమైన ప్రేమ ఉంటే.. నీది నిజమైన ప్రజాపాలనే అయితే సంపూర్ణ రుణమాఫీతో పాటు, వరంగల్ డిక్లరేషన్ తూచా తప్పకుండా అమలు చేయాలన్నారు. అప్పుడు చెయ్యి రైతు పండుగను.. అప్పుడు నీ పరిపాలన విజయోత్సవాలు చేయి అంటూ హితవు పలికారు. ౖ పైన పటారం లోన లొటారం, నీ పాలనంత డంబాచారం.. ఆ డంబాచారంలో భాగమే రైతు పండుగ, విజయోత్సవాలన్నారు. ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి రైతుబంధును ఆపిన విషయం, అధికారంలోకి వస్తే 15వేలు ఇస్తామని చెప్పిన విషయం.. నీకు గుర్తులేకపోవచ్చు రేవంత్ రెడ్డి. ఆ ఫిర్యాదు కాపీ, ఎన్నికల కమిషన్ ఆదేశాలను, మీరు మాట్లాడిన వీడియోను పంపుతున్నా చూడాలన్నారు.

# ములుగు జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..

మెదటి పేజీ తరువాయి

పేర్లు బయటికి వచ్చాయి. కుర్సం మంగు అలియా బద్రు అలియాస్ పాపన్న, టీఎస్‌సీఎం కార్యదర్శి, ఇల్లందు నర్సంపేట. మల్లయ్య అలియాస్ మధు, డీవీసీఎం కార్యదర్శి, ఏటూరు నాగారం – మహాదేవ్ పురం డివిజన్.కరుణాకర్ , ఏసీఎం. జమునా – ఏసీఎం. జైసింగ్ – పార్టీ మెంబర్.కిషోర్ – పార్టీ సభ్యుడు.కామేశ్ – పార్టీ సభ్యుడు. మరోవైపు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ 24వ వార్షికోత్సవాలను డిసెంబర్ 2 నుండి 8 వరకు తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించాలని మావోయిస్టు పార్టీ నిర్ణయించింది. కొయ్యూరు ఎన్ కౌంటర్ కు పాతికేళ్ళు అవుతున్న నేపథ్యంలో వారోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఓ ప్రకటన కూడా విడుదల చేసింది. విప్లవోద్యమ నిర్మూలనకై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న 'కగార్' విప్లవ ప్రతీఘాతుక యుద్ధాన్ని తిప్పికొడుతామని ప్రకటించింది.2024 డిసెంబర్ 2 నాటికి పీ.ఎల్.జీ.ఏ కి 24 సంవత్సరాలు నిండుతాయి. 24 సంవత్సరాల వార్షికోత్సవాలను పురస్కరించుకొని డిసెంబర్ 2 నుండి 8 వరకు పీ.ఎల్.జీ.ఏ వార్షికోత్సవాలను రాష్ట్ర వ్యాప్తంగా గ్రామీణ, మైదాన, పట్టణ ప్రాంతాల్లో విప్లవోత్సాహంతో జరపాల్సిందిగా ప్రజలకు, పార్టీ శ్రేణులకు, పార్టీ కమిటీలకు తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవ విజయ సాధన కోసం ప్రజాయుద్ధం కొనసాగిస్తున్న పార్టీ పీ.ఎల్.జీ.ఏ అని స్పష్టం చేసింది. తెలంగాణలో శతృవు కల్పించిన ప్రతికూల పరిస్థితుల నడుమ విప్లవోద్యమ ప్రజా పునాదిని బలోపేతం చేయడానికి గత సంవత్సర కాలంగా కృషి చేసౌన విప్లవకారులకు తెలంగాణ రాష్ట్ర కమిటీ విప్లవ అభివందనాలు తెలియ జేసింది.ఓవైపు వార్షికోత్సవాలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ములుగు జిల్లాలో భారీ ఎన్ కౌంటర్ జరగటంతో ఏటూరు నాగారం దండకార్యణంలో టెన్షన్ వాతావరణం నెలకొంది. అయితే ఈ ఎన్ కౌంటర్ లో పలువురు కీలక నేతలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. చల్పాక అటవీ ప్రాంతమంతా పోలీసుల కూంబింగ్ నడుస్తున్నట్లు తెలిసింది.

# వర్గీకరణపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేయాలి

- జనాభా ప్రాతిపదికన మాలల వాటా తేల్చాలి
- మాల సింహ గర్జనకు భారీగా తరలివెళ్లిన నేతలు




ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం

ఎస్సీ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పునరాలోచన చేయాలని, జనాభా ప్రాతిపదికన మాలల వాటా తేల్చాలని మాల మహానాడు నేతలు డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన మాలల సింహ గర్జన బహిరంగ సభకు గన్నేరువరం మండలం నుండి నేతలు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రభుత్వలు మాల, మాదిగల మధ్య చిచ్చుపెట్టి పబ్బం గడుపుకోవాలని చూస్తున్నాయని అన్నారు. మాలల్లో చైతన్యం వచ్చిందని, అవసరమైతే పోరాటానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. బహిరంగ సభకు తరలివెళ్లిన వారిలో తుమ్మ ప్రభాకర్, తుమ్మ చందు, యాలాల రమేష్, కర్ర కొమురయ్య, మాశం ఆంజనేయులు, మాశం హరీష్, తుమ్మ భూమయ్య, యాలాల రాజమౌళి, తుమ్మ దేవేందర్, తుమ్మ పర్శరాములు, ముత్తయ్య, తుమ్మ రాజారాం తదితరులు ఉన్నారు.

# మాలలు ఐక్యంగా పోరాడి ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలి

హైదరాబాద్, ప్రజాభూమి

మాలలందరూ ఐక్యంగా ఉంటే హక్కులు సాధించుకోవడం సులభమని.. అదేవిధంగా ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించాలని కాంగ్రెస్ సీనియర్ నేత, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన మాలల సింహగర్జన సభకు ఆ సామాజిక వర్గానికి చెందిన పలువురు ముఖ్యనేతలు హాజరయ్యారు. మాలల ఐక్యత చాటేలా నేతలంతా ఒకే వేదికపైకి వచ్చి గళంవిప్పారు. రాష్ట్ర నలుమూలల నుంచి మాలలు భారీగా తరలివచ్చారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మందకృష్ణ మాదిగ, ప్రధాని మోదీపై మాల నాయకులు తీవ్రంగా విమర్శించారు. చాలా ఏళ్లుగా మందకృష్ణకు ఎస్సీలందరూ ఎలాంటి బేధాలు లేకుండా సహకరిస్తే, ఇప్పుడు వెళ్లి మోదీ పంచన చేరాడని మండిపడ్డారు. అంబేద్కర్‌ను ఎవరూ విమర్శించిన, మాలలు ఊరుకునేది లేదని ఎమ్మెల్యే వివేక్ స్పష్టం చేశారు. అనంతరం వారి డిమాండ్లను వినిపించారు. రిజర్వేషన్ల వర్గీకరణ కాదు, జనాభా దామాషా ప్రకారం ఎస్సీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. కాకా కళాశాలల్లో ఎక్కడా ఎస్సీ, ఎస్టీ తేడా చూపలేదన్నారు. మందకృష్ణ మాదిగ ఉద్యమాన్ని తాకట్టు పెట్టారని, అలాంటి వారికి మాలల శక్తి చూపించాల్సిన సమయం వచ్చిందన్నారు. కలిసికట్టుగా పోరాడితేనే ఫలాలు అందుతాయన్నారు. ఈడీ దాడులు చేసినా వెనక్కి తగ్గని తనకు, మంత్రి పదవిపై వ్యామోహం లేదన్నారు.

**వర్గీకరణ పేరుతో మాల, మాదిగల మధ్య ఐక్యత దెబ్బ తీసే కుట్ర : ఎంపీ మల్లు రవి**

ఎస్సీ వర్గీకరణ పై దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఆర్టికల్ 341 కి వ్యతిరేకంగా ఉందని కాంగ్రెస్ సీనియర్ నేత, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన ఈ జడ్జిమెంట్ పైనే మా మాలల పోరాటమని స్పష్టం చేసారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో తలపెట్టిన మాలల సింహ గర్జన సభలో ఆయన మాట్లాడారు. రిజర్వేషన్లు లేకుండా చేయాలనే కుట్ర జరుగుతుందని ఆరోపించారు. షెడ్యూల్ కులాలను ఆదుకోవాలని అంబేద్కర్ రిజర్వేషన్లు తెచ్చారని ఆ రిజర్వేషన్ ఫలాల వల్లనే సమాజంలో ఎస్సీలు కొంత ముందుకు వచ్చారని పేర్కొన్నారు. సమాజంలో కుల వ్యవస్థ మనల్నీ ఇంకా వెంటాడుతుందని ఆవేదన వ్యక్తం చేసారు. అంబేద్కర్ ఇచ్చిన హక్కులను తూచా తప్పకుండా పాటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సెక్టార్ లోనే కాకుండా ప్రైవేట్ సెక్టార్ లో రిజర్వేషన్లు ఉండాలన్నారు. మాల, మాదిగ కులాల మధ్య విభేదాలు రాకుండా ఉండాలనే ఈ సభ నిర్వహించామని తెలిపారు. అందరూ కలిసి కట్టుగా ఉండాలని.. ఎస్సీల హక్కుల కోసం మాల మాదిగ సంయుక్త పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

# 6 గ్యారంటీలు.. 66 మోసాలు

హైదరాబాద్, ప్రజాభూమి

కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనకు ఏమాత్రం తేడా లేదని కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి విమర్శించారు. 'కాంగ్రెస్ గ్యారంటీల గారడీ'.. 6 గ్యారంటీలు.. 66 మోసాలు పేరుతో బీజేపీ ఛార్జ్ షీట్ విడుదల చేసింది..ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. గత సంవత్సరం కాలంగా మార్పు పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్. తెలంగాణ రాష్ట్రంలో మార్పు రావాలి.. కాంగ్రెస్ కావాలి అనే నినాదంతో ప్రజలను నమ్మించి ఓట్లు దండుకొని కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చి ఏడాది పూర్తి అయ్యింది. తెలంగాణ ప్రజలు గత సంవత్సరకాలంలో బీఆర్ఎస్ ప్రభుత్వంతో కంటే ఎక్కువ కష్టాలను కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తున్నారు అని కిషన్ రెడ్డి విమర్శించారు. పాలకులు మారిన పాలనా విధానం మారలేదు అన్నట్టు.. తెలంగాణ ప్రజలు మార్పు కోసం ఓటేశారు కానీ.. కాంగ్రెస్ గ్యారంటీల గారడీనీ ఏడాదిలోనే తెలుసుకున్నారు అని కిషన్ రెడ్డి వ్యాఖ్యానించారు. తెలంగాణ మొత్తం కాంగ్రెస్ గ్యారంటీల గారడి.. 6 అబద్ధాలు.. 66 మోసాల పేరిట ప్రజలను బీజేపీ పార్టీ చైతన్యం చేయనుంది. గ్యారంటీలు, హామీలు, డిక్లరేషన్ల పేరుతో మాయమాటలు చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను క్షేత్ర స్థాయిలో బీజేపి పార్టీ ఎండగడుతుంది అని కిషన్ రెడ్డి తెలిపారు.

# హలో మాల చలో హైదరాబాద్

**- జై తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు.దోసల చంద్రం**

ప్రజాభూమి ప్రతినిధి గంభీరావుపేట




గంభీరావుపేట మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం దోసల చంద్రం మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రక్షించుకుందాం రిజర్వేషన్లు కాపాడుకుందాం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదలుపెట్టిన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి ఎస్సీ వర్గీకరణ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు నుంచి అనగా జూన్ 2 2014 నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నుండి పథ కాల వారిగా లబ్ధి పొందిన 59 షెడ్యూల్డ్ కులాల వారిగా వివరాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి అత్యున్నత న్యాయస్థానాల్లో సుప్రీంకోర్టు హైకోర్టు జిల్లా కోర్టులో కూడా ఎస్సీ రిజర్వేషన్ అమలు చేయాలిరాష్ట్ర ప్రధాన కార్యదర్శి దోసల ఉపేంద్ర మాట్లాడుతూలి ఎస్సి కులాల వార్షిక ఆదాయ పరిమితిని రూపాయలు 12 లక్షల పెంచాలి హైదరాబాదు నగరంలో మాలలకు ఆత్మగార భవనం కోసం 10 ఎకరాల స్థలం కేటాయించి 10 కోట్ల నిధులతో నిర్మాణం చేపట్టాలి అలాగే ఎస్సి ఉప కులాలైన నేతకాని మాల దాసరి మహరి తదితర కులాలకు ఆత్మగౌరవ భవనాలు నిర్మించాలి. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే ప్రక్రియ ఇంతవరకు ఎందుకు ప్రారంభించలేదు కేంద్ర ప్రభుత్వం మరియు బిజెపి పార్టీ సమాధానం చెప్పాలి. కారంచేడు సంఘటనలో మాదిగ సామాజిక వర్గంపై కమ్మ సామాజిక వర్గం ఉమ్మడిగా దాడి చేసి ఊచకోత కోస్తే మాదిగ సోదరులకు అండగా నిలిచి నిందితులకు శిక్ష పడేలా మాలలు ఉద్యమం చేశారు ఈ ఉద్యమం కేవలం ఆంధ్రప్రదేశ్‌కు. మాత్రమే పరిమితం కాలేదు కారం చెడు ఉద్యమం దేశవ్యాప్తంగా ప్రభావితం చేసింది ఫలితంగా దళితులకు ప్రత్యేక రక్షణ చట్టం 1989లో ఎస్సీ ఎస్టీ అట్రాసిక్ చట్టం సాధించుకోవడం జరిగింది ఇదే దళిత ఉద్యమం బీఎస్పీ బహుజన్ సమాజ్ పార్టీ రూపంలో రాజ్యాధికార దిశగా వెళుతున్న క్రమంలోనే రాజ్యాధికార ఉద్యమాన్ని అణచివేయడానికి వేయడానికి కమ్మ సామాజిక వర్గంలోని కొందరు స్వార్ధపరులు మందకృష్ణ మాదిగలు ముందు పెట్టి పావుగ వాడుకొని దళితులను వర్గీకరణ పేరుతో చీల్చి తమ రాజకీయ పబ్బం గడుపుతున్నారని జై తెలంగాణ మాల మహానాడు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.దోసల ఉపేంద్ర మండల అధ్యక్షులు లక్కం బాబు మల్యాల రాజవీర్ మాలల ఐక్యవేదిక నాయకులు బిట్ల శివ శ్రీనివాస్ కుమార్ దోసల రాజు తోడేటి సుదర్శన్ టేకుమల్ల బాలయ్య దోసల వికాస్ బాబు టేకు మల్ల రాజు బండ నవీన్ జీడి మల్లేశం జీడి రమేష్ తుమ్మల శంకర్ టేకుమల చక్రధర్ దోసల రామచంద్రం మల్లేశం గాదం బాల్ నర్స్ కత్తిరి సత్తిష్ తదితరులు పాల్గొన్నారు

## రుద్రవరంలో పోలీస్ కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

తెలంగాణ మలిదశ తొలిఅమరుడు పోలీస్ కిష్టయ్యముదిరాజ్ వర్ధంతి ని వేములవాడ అర్బన్‌మండలం రుద్రవరంలో నిర్వ హించా రు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముదిరాజుల ముఖ్య పాత్ర ఉందని, కానీ ప్రభుత్వాలు ముదిరాజులను అనగదొక్కాలని చూస్తు న్నాయ న్నా రు. ముదిరాజులంతా సంఘఅభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.

## మత్స్యశాఖ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజా భూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామం ముదిరాజ్ సంఘంలో మత్స్యశాఖ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా తునికి శంకర్, ఉపాధ్యక్షుడలుగా బొమ్మ ప్రశాంత్, కోశాధికారి రాకేశ్, రైటర్ తునికి సాయిరాం, కార్యవర్గ సభ్యులుగా తునికి అజయ్, తునికి రాజు, తునికి శంకర్, భువనగిరి మహేశ్, తునికి రామును ఎన్నుకున్నారు.

## సన్నాహక సమావేశం



చొప్పదండి, డిసెంబర్ 1, ప్రజా భూమి

ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 4 వ తేదీన పెద్ద పల్లి పట్టణంలో జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు చొప్పదండి మండలం నుండి జనసమీకరణ చేయుటకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు.

## నిధులు మంజూరైన పనులు ప్రారంభం చేయని అధికారులు

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రభాకర్ యాదవ్**

చొప్పదండి, రామడుగు, డిసెంబర్ 1, ప్రజా భూమి



మండలంలోని షానగర్ నుండి కొరుటపల్లి, మోతె మీదుగా కొక్కెరకుంట వరకు రోడ్డు కోసం నిధులు మంజూరు ఐన అధికారులు నేటి వరకు పనులు పూర్తి చేయలేదని బీజేపీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్ బి శాఖ పరిధిలోకి వచ్చే ఈ రోడ్డుకు గతంలోనే 2.14 కోట్ల రూపాయల నిధులు మంజూరు ఐనప్పటికీ పూర్తి స్థాయిలో పనులు చేయక పోవడంతో ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు పనులు ప్రారంభం చేయని యెడల పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 3న అర్ %ు% బి ఎస్ ఇ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన ఈ సందర్భంగా హెచ్చరించారు. మండల పార్టీ అధ్యక్షులు ఒంటెల కరుణాకర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మోడీ రవీందర్, పోచంపల్లి నరేష్,పూరెళ్ళ శ్రీకాంత్ తదితరులున్నారు.

## ఘనంగా పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలు

చొప్పదండి, డిసెంబర్ 1, ప్రజా భూమి



చొప్పదండి మండల కేంద్రంలోని, ముదిరాజ్ సంఘం భవనం ముందు ఆదివారం చొప్పదండి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మలిదశ తొలి అమరుడైన, పుట్టకొక్కుల అలియాస్ (పోలీస్) కిష్టయ్య ముదిరాజ్ 15వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కిష్టయ్య త్యాగాన్ని స్మరించుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాలలు, వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు, మత్స్య కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పిట్టల వెంకటేష్, ఉపాధ్యక్షులునూనె శేఖర్, ప్రధాన కార్యదర్శి పిట్టల సంపత్, కుల పెద్దలు గణవేని లచ్చయ్య, సుంచు శ్రీను,ఉత్తర్ల శ్రీను, కీర్తి కనకయ్య, పిట్టల ఎల్లయ్య, సుంచు కొమురయ్య, పిట్టల తిరుపతి, పిట్టల శంకరయ్య పాల్గొన్నారు.

## ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలి

**- తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి**

**- పలు రెసిడెన్షియల్ విద్యాలయాల పరిశీలన**

ప్రజా భూమి ప్రతినిధి ఇల్లంతకుంట,



విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి పిలుపునిచ్చారు. ఇల్లంతకుంట మండలం గాలిపెల్లిలోని బాలుర వసతి గృహం, ఇల్లంత కుంటలోని ఎస్సీ బాలికల వసతి గృహాన్ని తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూతో కలిసి ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా హాస్టల్ ఆవరణ, పరిసరాలు, అనంతరం వసతిగదులు, కిచెన్,స్టోర్ రూంలో ఆహార పదార్థాలు, కూరగాయలు, పండ్లు పరిశీలించారు. అనంతరం ఆయా విద్యాలయాల్లో విద్యార్థులతో ఆకునూరి మురళి సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎడ్యుకేషన్ కమిషన్ ఛైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరిమురళి మాట్లాడారు. విద్యార్థులు ఇష్ట పడి చదవాలని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకోని తమ లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. పోటీ పరీక్షలలో రాణించేలా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు పేర్కొన్నారు.ఈ పర్యటనలో డీఈఓ రమేష్ కుమార్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్, అధికారులు, ఉప్పద్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 4న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల సాంస్కృతిక కార్యక్రమం నిర్వహణ: జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్

**- ప్రొ.అలేఖ్య పుంజుల, ఛైర్పర్సన్ తెలంగాణ సంగీతా నాటక ఆకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించు "జయ జయహే ప్రజా పాలన" సాంస్కృతిక కార్యక్రమాలు. సిరిసిల్ల పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలోనీ డా. సి నారాయణ రెడ్డి కళాక్షేత్రంలో సా.6.00 గంటలకు నిర్వహణ**

**- ప్రజలు , యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి**

ప్రజా భూమి ప్రతినిధి రాజన్న సిరిసిల్ల



రాజన్న సిరిసిల్ల పట్టణంలో డిసెంబర్ 4న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ప్రొఫెసర్ అలేఖ్య పుంజుల, ఛైర్పర్సన్ తెలంగాణ సంగీతా నాటక ఆకాడమీ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహించు జయ జయహే ప్రజా పాలన సాంస్కృతిక కార్యక్రమాలు. నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులోభాగంగా డిసెంబర్ 4న ప్రొఫెసర్ అలేఖ్య పుంజుల, ఛైర్పర్సన్ తెలంగాణ సంగీతా నాటక ఆకాడమీ హైదరాబాద్ వారి కళా బృందం సారథ్యంలో సిరిసిల్ల ప్రాంతానికి విచ్చేసి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు.సిరిసిల్ల పట్టణం కొత్త బస్టాండ్ సమీపంలోనీ డా. సి నారాయణ రెడ్డి కళాక్షేత్రంలో డిసెంబర్ 4 న సా.6.00 గంటలకు ప్రజా పాలన విజయోత్సవాల కార్యక్రమం నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు హాజరవుతారని, యువతీ యువకులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## రాజన్న ఆలయంలో భక్తుల సందడి



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో ఆదివారం సెలవు కావడం, కార్తిక మాసం చివరి రోజు కావడంతో భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయం రద్దీగా మారింది. దర్శనంలో ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు పర్య వేక్షించారు. స్వామివారికి అర్చకులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముందుగా ధర్మగుండంలో స్నానాలు ఆచరించి కోడెమొక్కులు సమర్పించుకున్నారు.

## వేములవాడ రాజన్న సేవలో హీరో శ్రీకాంత్



ప్రజాభూమి ప్రతినిధి వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం కార్తీకమాసం నేపథ్యంలో సినీ నటుడు హీరో శ్రీకాంత్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి దర్శనానంతరం అర్చకులు వారిని ఆశీర్వదించగా ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారిని కార్తీక మాసం సందర్భంగా దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని హీరో శ్రీకాంత్ తెలిపారు. వారి వంట ఆలయ అధికారుల అర్చకులు, మీడియా మిత్రులు ఉన్నారు.

## కుల గణన సర్వే లో భాగంగా వివరాలు నమోదు చేసుకున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి



ప్రజాభూమి ప్రతినిధి తిమ్మాపూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ కుల గణన సర్వే లో భాగంగా తిమ్మాపూర్ మండలం లోని ఎల్ ఎం డి క్యాంప్ కార్యాలయంలో ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు సర్వే కు వచ్చిన ఎన్యుమారెటెర్లకు పూర్తి వివరాలు అందించి నమోదు చేసుకున్నారు అనంతరం సర్వేలో పాల్గొన్న ప్రజల స్పందన ఎలా ఉంది అని అధికారులను అడిగి తెలుసుకున్నారు ప్రతి ఒక్క కుటుంబాల వివరాలు తప్పకుండా నమోదు చేయండి అని తెలిపారు వీలైనంత త్వరగా సర్వే ను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు




ప్రజాభూమి ప్రతినిధి వేములవాడరూరల్

ప్రజాపాలన- ప్రజా విజయోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లిలో మండల స్థాయి చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు సుమారుగా 120 మంది పైగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈవో లోకిని కిషన్, మండలంలోని పలు పాఠశాలల ఉపాధ్యాయులు హాజరయ్యారు.



ప్రజాభూమి

## ఎస్సీ వర్గీకరణ జరిగే అంత వరకు ఉద్యోగ నియామకాలు ప్రభుత్వం జరపొద్దు

- ఎంఈఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి



(ప్రజాభూమి బెజ్జంకి)

బెజ్జంకి మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద మాదిగ ఉద్యోగుల సమాఖ్య ఆధ్వర్యంలో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా %MEF% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేబర్తి యాదగిరి,జిల్లా ఇంచార్జి మరాఠి సంతోష్‌లు హాజరయ్యారు.యాదగిరు మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ తీర్పుకు అనుగుణంగా రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గారు ఉద్యోగ నియామకలలో వర్గీకరణ అమలు చేయులని అప్పటి వరకు ఎలాంటి ఉద్యోగ ప్రకటన చేయొద్దని,మీరు ఇచ్చిన మాట ప్రకారం నియామకాలు నిలుపుదల చేయాలని,వర్గీకరణ దాదాపుగా అయినట్టి అని ఆశభావం వ్యక్తం చేశారు.మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు %MEF% ఉద్యోగులు పని చేయలని తెలిపారు జిల్లా ఇంచార్జి మరాఠి సంతోష్ మాట్లాడుతూ మాదిగలు గౌరవంగా తమ జాతి పేరును చెప్పుకుంటున్నా రంటే అది ఒక్క మంద కృష్ణ మాదిగ కృషి ఫలితమే అన్నారు.రాబోయే రోజులలో %MEF% ఉద్యోగులు, మాదిగలు వర్గీకరణ కోసం సమాయత్తం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు లింగాల లక్ష్మణ్,రామంచ రవీందర్,బోనగిరి లక్ష్మణ్,రామంచ సంజీవ్, బోనగిరి రూపేష్,చింతకింది పర్శరాములు,వడ్లురి పర్శరాములు బాలతిరుపతి,బోనగిరి నవీన్ కుమార్,రామకృష్ణ,లింగం,బాబు తదితరులు పాల్గొన్నారు.

## మలిదశ ఉద్యమ తొలిఅమరుడు పోలీస్ కిష్టయ్య..

- సైదాపూర్‌లో ఘనంగా తెలంగాణ తొలి అమరుడు కానిస్టేబుల్ కృష్ణయ్య వర్ధంతి వేడుకలు..



ప్రజాభూమి ప్రతినిధి, సైదాపూర్

తెలంగాణ తొలి అమరుడు కానిస్టేబుల్ కృష్ణయ్య ముదిరాజ్ వర్ధంతి సందర్భంగా ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం కేంద్రంలో వారికి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పాటు కోసం క్రిష్టియ చేసిన త్యాగాన్ని స్మరిస్తూ పోలీస్ కృష్ణయ్య అమరహే అంటూ నినాదాలు చేశారు.గత ప్రభుత్వం వారికి విగ్రహం ఏర్పాటు చేయాలని చెప్పి కూడా చేయలేకపోయిందని,ఈ ప్రభుత్వమన్న చేయాలని ముదిరాజులు అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు రాయిశెట్టి చంద్రయ్య ముదిరాజ్,మహాసభ మండల అధ్యక్షులు రేగుల అశోక్,మండల ప్రధాన కార్యదర్శి, గుల్ల అశోక్,ముదిరాజ్ మహాసభ యూత్ నియోజకవర్గ ఇన్చార్జ్ మద్ది పవన్ ముదిరాజ్,గుల్ల అజయ్ ముదిరాజ్,తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షులు వస్తాదుల సదానందం,సైదాపూర్ గ్రామ అధ్యక్షుడు నెల్లి రాములు,దుద్దెనపల్లి అధ్యక్షులు పెసరు సంపత్,గుల్ల సారయ్య,నీర్ల వెంకట రాజం , బోళ్ల సమ్మయ్య ,నెల్లి సదానంద, నీర్ల మల్లేష్,నెల్లి శ్రీనివాస్, గాలిబు రమేష్, పోలుదాసరి ప్రవీణ్ , మామిడి సురేష్,నెల్లి అశోక్, గుల్ల హరీష్, బొల్లి సురేష్,గుల్ల రాజు,మద్ది రాజు,తదితరులు పాల్గొన్నారు.

## మాల సింహ గర్జనకు తరలిన మాల మహానాడు నేతలు



ప్రజాభూమి ప్రతినిధి, గన్నేరువరం

ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా తెలంగాణ మాల మహానాడు, ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో హైద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన మాలల సింహగర్జన బహిరంగసభకు గన్నేరువరం మండల మాలమహానాడు మండల అధ్యక్షుడు హాంమాండ్ల మల్లేశం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల నుండి వేలాది మంది మాల సంఘం నేతలు తరలివెళ్లారు.గన్నేరువరం మండల కేంద్రంలో మాల మహానాడు నాయకుడు న్యాత సుధాకర్ ఆధ్వ ర్యంలో నాయకులు అంబెద్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి బహిరంగ సభకు బయలుదేరారు. తుమ్మవాని పల్లి గ్రామం నుండి మాలమహానాడు నాయకుడు తుమ్మ ప్రభాకర్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో నాయ కులు సభకు తరలివెళ్లారు. ఈ సందర్బంగా మాల మహానాడు మండల అధ్యక్షుడు హనుమండ్ల మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 30 నుంచి 50 లక్షల మంది మాలలను 30 సంవత్సరాలుగా నిర్లక్ష్యన్నికి గురిచేసి మనువాద మందకృష్ణ మాటలు విని తెలంగాణలో దళిత జాతిని పూర్తిగా నిర్వీర్యం చేశారని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా అదే బాటలో నడుస్తూ తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ అధికారం రావడానికి కృషి చేసిన మాలలను అవహేళన చేస్తూ తెలంగాణలో మాలలు, మాదిగల మధ్య శాశ్వతంగా శత్రుత్వం పెంచే విధంగా రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని.. తెలంగాణలో ఉన్న దళితుల మధ్య ఏమాత్రం అభిమానం ఉన్నా ఎస్సీ రిజర్వేషన్లను తెలంగాణలో 15% నుండి 25 శాతానికి పెంచాలని. ప్రత్యేకంగా . కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్లు బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మనువాద బిజెపి నాయకులు మందకృష్ణ తో ఆడిస్తున్న నాటకంలో రేవంత్ రెడ్డి చిక్కకుండా చూసుకోవాలని అన్నారు. చారిత్రాత్మకమైన మాలల సింహ గర్జన సభ కు లక్షల మందిని చూసైనా రేవంత్ రెడ్డి తన నిర్ణ యాన్ని మార్చుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మ చందు, కర్ర కొమురయ్య, యాలాల రమేష్, మాశం హరీష్, తుమ్మ పర్శరాములు, మాశం ఆంజనేయులు, న్యాత రాజేందర్ తదితరులు పాల్గొన్నారూ.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- పోరాటాల గడ్డపై జన ప్రభంజనం
- అడుగడుగునా ఆశీర్వాదం
- వి ఎన్ ఆర్‌కు వెల్లువెత్తిన ప్రజాభిమానం
- కరీంనగర్ నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం
- బైక్ ర్యాలీకి భారీ స్పందన - వీఎన్ఆర్ శిబిరంలో జోష్



ప్రజాభూమి బ్యూరో, కరీంనగర్

కరీంనగర్ జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ గా పోటీ చేస్తున్న ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం గ్రాండ్ సక్సెస్ అయ్యింది... కరీంనగర్ జిల్లా కేంద్రంలోని జెనెక్స్ మైదానం నుండి 1500 మోటార్ బైక్ ర్యాలీ కరీంనగర్ పట్టణంలో భారీ ఎత్తున కొనసాగింది.. పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి వివిధ జిల్లాల నుండి విద్యావంతులు పట్టభద్రులు మేధావులు డాక్టర్లు న్యాయవాదులు ఉపాధ్యాయులు భారీ ఎత్తున పాల్గొన్నారు... ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ట్రస్మా స్టేట్ ప్రెసిడెంట్ %చీూ% రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చిదిద్దుతానని వెల్లడించారు... ఉద్యోగ నిరుద్యోగ పట్టభద్రులకు బాసటగా నిలిచేందుకే ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్నానని వెల్లడించారు..అల్ఫోర్స్ విద్యాసంస్థల యజమానిగా తాను ఎంతో మంది విద్యార్థులను విద్యావంతులుగా తయారు చేశానని, ఎంతో మంది పట్టభద్రులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించానని, వారి బాధలు విన్నానని, వారి సమస్యలు అర్థం చేసుకున్నానని అన్నారు. పట్టభద్రులకు అండగా నిలిచానని నరేందర్ రెడ్డి అన్నారు. వారి సమస్యల పరిష్కారం కోసం ఒక విద్యా సంస్థల యజమానిగా కృషి చేశానని వెల్లడించారు.. తాను గత 3 నెలల నుండి %మీజ% సెగ్మెంట్ పరిధిలో ఉన్నా 42 అసెంబ్లీ నియోజక వర్గాలు పర్యటించడం జరిగిందని . ఈ క్రమంలో వేలాదిమంది విద్యావంతులను, నిరుద్యోగ యువతను, వివిధ రంగాలలో పనిచేస్తున్నా ప్రైవెట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులను కలవడం జరిగిందని అన్నారు...ఈ సందర్భంగా అనేక సమస్యలు తన దృష్టికి తీసుకురావడం జరిగిందని అన్నారు... విద్యావంతుడైన తనను ఆశీర్వదించాలని %మీజ% గా పోటీచేయడానికి మీ ముందుకు వస్తున్నానని ఎందుకంటే



గత 34 సంఎఎల నుండి మీ అందరిలో ఒక్కడిగా ఉంటూ మీ అందరి ఆశీర్వాదంతో కరీంనగర్లోని ప్రతి కుటుంబ సభ్యుడిగా నన్ను ఆదరించాలని కోరుతున్నాను. వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు స్టడీ మెటీరియల్ తో కూడిన పాఠ్యపుస్తకాలను అందజేసినట్టుస్పష్టం చేశారు .. చదువుకున్న ప్రతి- ఒక్కరికి ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత తనపై ఉందని, నిజామాబాద్ గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు నెలరోజుల పాటు మధ్యాహ్నం భోజనం సదుపాయం కల్పిస్తానని వెల్లడించారు.. పోటీ పరీక్షలకు హాజరయ్యేలా ఉచిత కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని పేర్కొన్నారు..యువత ఉద్యోగ ఉపాధి కల్పన అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తానన్నారు...తన సొంత ఖర్చులతో ఎమ్మెల్సీ పరిధిలోని ప్రతి జిల్లా కేంద్రంలో కోచింగ్ సెంటర్లను నెలకొల్పుతానని అ అన్నారు...తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగుల కు బాసటగా నిలిచేందుకే రానున్న పట్టభద్రులు ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు పేర్కొన్నారు..గతంలో ఎమ్మెల్సీగా గెలిచిన నాయకులు పట్టభద్రుల సమస్యలను విస్మరించి పూర్తిగా రాజకీయాలకే సమయం కేటాయించారని అన్నారు... రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉద్యోగ నిరుద్యోగ సమస్యలపై మండలిలో గలమెత్తుతానని అన్నారు... విద్యారంగ సమస్యలపై తనకు పూర్తిస్థాయిలో అవగాహన ఉందని వెల్లడించారు.. ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన జాబ్ క్యాలెండర్ అమలుకు కృషి చేస్తానని అన్నారు.. రాష్ట్రవ్యాప్తంగా 317 జీవో తో ఉద్యోగులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని.. వారి స్థానికతను ఆధారంగా తీసుకొని సొంత జిల్లాలకు బదిలీ అయ్యే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు,.ప్రభుత్వ రంగంలోని వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీకి కృషి చేస్తానని అన్నారు... ప్రైవేటు విద్యా సంస్థలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సంక్షేమానికి కృషి చేస్తానని.. ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డులతో పాటు కనీసం ఇంటికొస్తే కనీసం పలకరించే మినిమం బేసిక్ సాలరీ అమలుకు కృషి చేస్తానని అన్నారు... ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ నిధులు విడుదల కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి ప్రభుత్వం నుండి రావలసిన నిధుల బకాయిలను విడుదల చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.... ప్రభుత్వ ఉద్యోగుల యొక్క డిఏల మంజూరికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.. ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ ఏ నరేష్, కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, సుక్మా స్టేట్ జనరల్ సెక్రెటరీ రామకృష్ణ, తానిపర్తి తిరుపతిరావు ,చిదుర సురేష్, టీఎన్జీవో ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి , సంగెం లక్ష్మణరావు, అపూర్వ వేణు, వి సతీష్ కుమార్,, కనకం వంశీ , కాశి పెద్ది శ్రీధర్ రాజు, రాజిరెడ్డి, కిషన్ నాయక్ , పెండ్యాల కేశవరెడ్డి, ఎర్రం శెట్టి మునిందర్ ప్రభాకర్ గౌడ్, మహిపాల్ రెడ్డి %ఙజూయిఘ%, ట్రస్మా జనరల్ సెక్రెటరీ మజీద్, ట్రస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ అజిజ్, సర్దార్ శార్దూల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ మానేరు రివర్ ఫ్రంట్‌కు జగపతిరావు పేరు పెట్టేలా కృషి చేస్తా..

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తా..
- ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు వినతిపత్రాలు అందజేసిన వెలిచాల సాధన సమితి ప్రతినిధులు

ప్రజాభూమి ప్రతినిధి, జగిత్యాల

మాజీ ఎమ్మెల్సీ దివంగత వెలిచాల జగపతిరావు పేదల కోసం నిరంతరం పనిచేశారని, ఆయన పేరును కరీంనగర్ రివర్ ఫ్రంట్‌కు పెట్టేలా తనవంతు కృషి చేస్తానని కాంగ్రెస్ సీనియర్ నేత ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనూ మాట్లాడుతానని పేర్కొన్నారు. ఆదివారం జగిత్యాలలో జీవన్ రెడ్డిని ఆయన నివాసంలో వెలిచాల సాధన సమితి ప్రతినిధులు కలిసి వినతిపత్రం అంద జేశారు. కరీంనగర్ లోని మానేర్ రివర్ ఫ్రంట్‌కు జగపతిరావు పేరు పెట్టాలని, దీంతోపాటు కరీంనగర్లో జగపతి రావు విగ్రహం ఏర్పాటు చేసేందుకు 20 గుంటల స్థలం కేటాయించాలని కోరారు. దీనికి స్పందించిన జీవన్‌రెడ్డి జగపతిరావు ప్రజలకు అమూల్యమైన సేవలందించారని, ఆయన గొప్ప రాజకీయ వేత్త అని గుర్తు చేశారు. జగపతిరావు చేసిన అభివృద్ధి పనులు, చేసిన సేవలకు గానూ కరీంనగర్ ఉమ్మడి జిల్లా ప్రజలు ఎప్పటికీ మర్చిపోలేరని కొనియాడారు. మానేరు రివర్ ఫ్రంట్ కు ఆయన పేరు పెట్టడం వల్ల ఆ గొప్ప నేతకు సముచిత గౌరవం ఇచ్చి



నట్లు అవుతుందని పేర్కొన్నారు. ఈ రెండు విషయాలపై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి, వాటిని అమలయ్యేలా చూస్తానని తెలిపారు. దీనికోసం సాయి శక్తుల కృషి చేస్తానని పేర్కొన్నారు. మంత్రులతోనూ మాట్లాడుతానని వెలిచాల సాధన సమితి ప్రతినిధులకు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.

### ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేత

జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు వెలిచాల సాధన సమితి ప్రతినిధులు వినతి పత్రం అందజేశారు. కరీంనగర్ లోనే



రివర్ ఫ్రంట్ కు జగపతిరావు పేరు పెట్టెలా కృషి చేయాలని దీంతో పాటు ఆయన విగ్రహం ఏర్పాటు చేసేందుకు కరీంనగర్ 20 గుంటల స్థలం కేటాయించేందుకు సహకరించాలని వారు ఎమ్మెల్యేను కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ విషయాన్ని ప్రభుత్వం, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి అమలయ్యేలా చూస్తారని హామీ ఇచ్చారు. జగపతిరావు పేదల కోసం నిరంతరం కష్టపడి పని చేశారని, వారి సమస్యల పరిష్కారానికి జగపతిరావు ప్రత్యేక శ్రద్ధ వహించే వారిని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వెలిచాల సాధన సమితి కన్వీనర్ సరిల్ల రతన్ రాజు, కో కన్వీనర్ గండి రాజేశ్వర్, అడ్వైజర్లు దర్శనాల నారాయణ, ఎండీ ఖషిద్, పులి నరసింహారావు, డైరెక్టర్ చిందం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కిష్టయ్య ఆశయాలు కొనసాగిద్దాం

- మలిదశ ఉద్యమకారుడు తొలి అమరుడు కిష్టన్నకు ఘన నివాళులు

(ప్రజాభూమి ప్రతినిధి బెజ్జంకి)

బెజ్జంకి మండల కేంద్రంలో ముదిరాజ్ నాయకుల ఆధ్వర్యంలో పోలీస్ కిష్టయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చీలాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ రావుల మొండయ్య ముదిరాజ్ మాట్లాడుతూ పోలీస్ కిష్టయ్య చేసిన త్యాగం మర్చిపోలేనిదని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముదిరాజ్ బిడ్డ తొలి అమరుడు ప్రాణత్యాగం చేయడం తెలంగాణ రాష్ట్ర నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు గర్వంగా ఉందన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని ఆప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడాన్ని జీర్ణించుకోలేక ప్రాణ త్యాగము చేసిన ముదిరాజ్ బిడ్డ,తొలి అమరుడు కిష్టయ్య నాలుగున్నర కోట్ల ప్రజల ఆకాంక్షను నెరవేర్చినందుకు తన ప్రాణాన్ని తృణప్రాయంగా అంకితమిచ్చిన కిష్టయ్యను తెలంగాణ ప్రజలు,ముదిరాజ్ కుటుంబాలు



స్మరించుకుంటాయన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా నాయకులు కొరివి తిరుపతి ముదిరాజ్, దేవన బోయిన సంతోష్ ముది రాజ్,పట్టణ అధ్యక్షులు రావుల కనకయ్య ముదిరాజ్, కోడూరు రాజయ్య ముదిరాజ్, యూత్ అధ్యక్షులు రావుల ప్రశాంత్ ముదిరాజ్, మాజీ డైరెక్టర్ రావుల మహేష్ ముదిరాజ్, జెట్టి అర్జున్ ముదిరాజ్,కొలవేని సదానందం ముదిరాజ్, దేవన బోయిన సంపత్ ముదిరాజ్,జంగ మల్లేశం ముదిరాజ్, బర్ల పెద్ద రాజయ్య ముదిరాజ్,అట్ల యాదగిరి ముదిరాజ్,ఎరవెల్లి శ్రీనివాస్ ముదిరాజ్,రావుల రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయంకృషి ప్లంబింగ్ ఎలక్ట్రిషన్ పెయింటింగ్ అధ్యక్షులుగా బోయిని సంపత్...

- ఉపాధ్యక్షుడిగా కాశపాక లక్ష్మణ్,కోశాధికారిగా సుంకే సుధాకర్‌లు ఎన్నిక..

ప్రజాభూమి ప్రతినిధి,చిగురుమామిడి:



స్వయంకృషి ప్లంబింగ్ ఎలక్ట్రిషన్ అండ్ పెయింటింగ్ నవాబుపేట(అండర్ సీఐటీయూ)న వాబుపేట గ్రామశాఖ తాజామాజీ అధ్యక్షులు బోయిన వేణు,ఉపాధ్యక్షులు కొద ముంజ రవి, సుంకే సుధాకర్,సంఘ సభ్యుల ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిని ఆదివారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బోయిని సంపత్, ఉపాధ్యక్షులుగా కాశపాక లక్ష్మణ్,కోశాధికారిగా సుంకే సుధాకర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బోయిని వేణు తెలిపారు.అధ్యక్షుడు సంపత్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనను సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు సంఘ సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ,సంగం అభివృద్ధికి ఎల్లవేళల కృషి తోడ్పాటునిస్తూ సంఘాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సంఘ సభ్యులకు ఎప్పుడు ఎలాంటి ఆపద వచ్చినా అందుబాటులో ఉండి తన వంతు సహాయం చేస్తానని చెప్పారు.నూతన అధ్యక్షుడు సంపత్ కు సభ్యులందరు శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బోయిని సంజీవ్, కాశపాక చిన్న సంపత్,కాశపాక చిన్న సంపత్, కాశపాక శంకర్, బోయిని మహేందర్, బోయినీ అజయ్,అన్న బోయిన ప్రేమ చందర్, బోయిని దేవేందర్, బోయిన్ సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## ఎలుక ఆంజనేయులు ఆద్వర్యంలో మాలల సింహ గర్జనకు తరలిన మండల నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి తిమ్మాపూర్

తిమ్మాపూర్ మండల కేంద్రంలో మండలాధ్యక్షుడు ఎలుక ఆంజనేయులు ఆధ్వర్యంలో మాలలసింహగర్జన సభకు తరలినమండల నాయకులు ఆదివారం మాల సింహాలు ఉద్యోగులు,కలిసి దాదాపుగా 10 బస్సులలో వెయ్యి మంది వెళ్ళారని జింకాన పేరెడ్ గ్రాచిండ్‌లో ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలల ఐక్య సింహ నాదాన్ని వినిపించడానికి తరలి వెళ్లారని మండలాధ్యక్షుడు ఎలుక ఆంజనేయులు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెడి అంజయ్య,మామిడి అనిల్ కుమార్,మరియూ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు....

